## నెల్లూరు ముచ్చట్లు

---

### జిల్లాబోర్డు ప్రెసిడెంటును వూడదీస్తారా?

గవర్నమెంటువారు లోకల్ బోర్డుఆక్టు సవరించడంలో అన్ని బోర్డులను యుద్ధమయ్యేవరకూ వారిచేత వుంచుకోవలెననేదే కారణంగా వుంటుంది. మనబోర్డులో రాచకీయ నిర్బంధాన్ని గూర్చిన తీర్మానాలు, స్కూళ్లలో "ఎత్తండి మన గెల్పుజండా" అనేపాట పాడమని ప్రభుత్వం వారు త్రవువిస్తే దాన్ని ప్రెసిడెంటు గారు పాడించకూడదని టీచర్ల కుత్తర్వు ఇవ్వడం, ఇదిగాక సత్యాగ్రహ సంరంభానికి ఈజిల్లాలో ప్రెసిడెంటే డిక్టేటరుగా వుండడం ఇవన్నీ ప్రభుత్వం సహించ డానికి వీలులేని కారణాలు.

కావుననే ఈకారణాలు చెప్పకుండా ఆపీర్లు ఆలస్యంగా పంపిచారనే మొదలైన చిన్నకారణులతో ప్రెసిడెంటుకు "నిన్నెందుకు తొలగించకూడదో కారణంచెప్పమని" నోటీసిచ్చారట. ఈకారణాలు నిమిత్తాలు, ఎట్లనైనా తమకు ప్రతికూలంగావుండే ప్రెసిడెంట్లను తొలగించడం, వ్యతిరేక బోర్డులను సూపర్ సీడ్ చేయడం ఇవి విధిలేక జరుగుతవి.

అనంతపురం బోర్డుప్రెసిడెంటు సత్యాగ్రహం నడుపుతున్నాడని కేసుబెట్టి శిక్షించారు. మన ప్రెసిడెంటునుగూడా ముందు తొలగించడం తర్వాత కేసుగూడా బెట్టడం, జరిగినా జరుగవచ్చు. ఈచర్యలన్నీ వస్తయని ముందుగా అనుకొన్నవే కాబట్టి ప్రెసిడెంటు గారేమీ ఉలిక్కిపడడంలేదు.

*

ముందు ప్రెసిడెంటును తీసివేయడం, తిరుగా మరొక ప్రెసిడెంటును ఎన్నుకోవడానికి తేదీ నిర్ణయించడం, ఆప్రెసిడెంటుగూడా ఇలాంటివాడైతే ఆయన్నుగూడా ఇదేపని చేయడం బోర్డు సూపర్ సీడ్ చేయడం, ఇలాంటివి జరుగవచ్చు. కాని సమర్థుడైన సెక్రటరి బోర్డునన్నందున ఆఫీసు అడ్మినిస్ట్రేషన్‌లో సూపర్ సీడ్ చేయదగిన కారణాలేమీ వుండవు. కాని ప్రభుత్వం కావాలంటే కారణాలే దొరకవా?

*

నిజంగా వీర్ని తొలగిస్తే కోదండరామిరెడ్డి గారికి ఇది రెక్కువ క్రెడిట్ గా వుండగలదు. అతని త్యాగానికి ఇది ఒక నిదర్శనం. అతని అభ్యున్నతికి ఇది ఒక సోపానం.

*

తర్వాత ఛాన్సు వెంకటకృష్ణారెడ్డిగారిదిగా వుంటుంది. ఆవివరాలు ముందు చర్చిస్తాం.

*

### కమీషనరు.

కమీషనరు రామచంద్రారెడ్డిగార్ని తిరుగా తాశిల్దారుగా రివర్టుచేయడానికి కారణం రెట్ పేయర్సు తీర్మానంగాదు. ప్రభుత్వం అంతిమాత్రానికే లొంగేట్లుంటే స్వరాజ్యానికి మనకీ తిప్పలెందుకు?

—విమర్శకుడు.

---

### కడపటి సత్యాగ్రహ వార్తలు

ఈదినం (ఏప్రిల్ 4 తేదీన) శ్రీ గవర్నర్ గారి నెల్లూరు రాకసందర్భమున అరెస్టయిన శ్రీ పి. సుబ్బరామదాస్ మొదలగు ఏడ్గురు సత్యాగ్రహులు విడుదలచేయబడిరి. శ్రీ బి.వెంకటకృష్ణయ్య మొదలగు అర్గురు నెల్లూరుజిల్లా సత్యాగ్రహులను మేజిస్ట్రేటుకోర్టులో మధ్యాహ్నం 3½ గంటలకు హాజరు పెట్టెదరు.

## యుద్ధపురాణం

---

12 వ పేజి కొరవ.

---

లిబ్యా కోస్తాలోని పోరాటంవల్ల ఈజిప్టు ప్రాంతంలోనుండి ఇటలీవారు ఖాళీచేసివెళ్లారు మధ్యధరాసముద్రతీరాన ఇటలీవారి ప్రాంతాల్లోని ముఖ్యప్రదేశాలు ఆంగ్లసేనలకు స్వాధీనమైనందున ఈజిప్టుమీదకుపడమటినుండి దెబ్బతగలకుండా రక్షణవచ్చింది. అంతేకాక లిబ్యాలోని వానికాశ్రయాలనుండి బ్రిటిష్‌నౌకాదళంమీద ఇక శత్రు బాంబులు పడేదానికి వీలులేదు.

సోమలిలాండునుండి ఆగ్నేయమూలకుపోయి పూర్వం తమస్వాధీనంలోవుండిన భాగాలన్నింటిని తిరిగీ వశపర్చుకొని, శత్రుదేశంలోకికూడా వెళ్లి ఆంగ్లసేనలు అబిస్సీనియాలో కొన్ని ముఖ్యప్రదేశాలను పట్టుకొన్నవి. హరార్ వీళ్ళ చేతుల్లో వున్నది. ఆడిస్ - అబాబా - జిబూటీ రైల్వేలో ముఖ్యస్థానమయిన డెరెడావాకూడా స్వాధీనమైనది.

కెరెన్, అస్మారా, మసావా పడిపోయినవి. కనక ఎరిట్రియాలోకూడా మంచిస్థానం ఆంగ్లసేనలకు కొరికింది.. ఇటలీ దుర్మార్గానికి తావు లేదట.

### బ్లాకేడ్

ఇంకా మధ్యధరాసముద్రం, అట్లాంటిక్ సముద్రంలో బ్రిటిష్‌నావలదే పైచేయి అనిచెప్పవలె.

కాని బ్లాకేడ్ సంరక్షణలో ఫ్రెంచివారియందు ఉదాసీనభావం వహించినందువల్ల గొప్పచిక్కు వచ్చినదట. అమెరికానుండి ఫ్రాన్సుకుపోయే నావలను సోదాచేసి, కంట్రోల్ చేసే అధికారం వున్నదని బ్రిటిష్ నావికాధికారులు పట్టుపట్టినారు- —వల్లగాదని ఫ్రెంచి నావికాధికార్లన్నారు. తగాదా తదుపరి చిన్న ఘోరయుద్ధం. ఆంగ్లనావికులుకూడా నిర్దాక్షిణ్యంగా ఫ్రెంచి కాన్వాయ్ (రక్షణ) పైనావల కాల్చివుంటే మరీ ఘోరంగా వుండేదేమో కాని పోనీలే అని నాడు వచ్చేసినారు. ఫ్రెంచిప్రభుత్వంయొక్కల సంపూర్ణ కాఠిన్యత వహించడం బ్రిటిష్‌ప్రభుత్వానికింకా ఇష్టంలేదుగనక అట్లా జరిగిందట.

ఈఉదంతం జరిగినతర్వాత. అమెరికా ఫ్రాన్సుకుపంపే పదార్థాలవిషయంలో అభిప్రాయం మార్చుకుంటుంది అని ఒక కిం వదంతి.

### తూర్పు

ఈరంగంలోఅంతా బహుచింతగా వున్నది. మట్సూవోకో (జపాన్ విదేశమంత్రి) బెర్లిన్, రోం నగరాలను సందర్శించి, పోప్ (కాథలిక్కు- క్రైస్తవ మతగురువు) తోకూడా సంప్రదిస్తుంటే బర్మా - చైనా రైలురోడ్డు వేసే ఏ ర్పాట్లు ఈవల జరిగిపోతున్నవి.

మొత్తానికీ యుద్ధంవచ్చి, జపాన్ దృష్టిని దక్షిణసముద్రాలవైపు (ఇండోచీనా-ఈస్టిండీస్ మరల్చి చైనాకు సుక్కు- పీక్కు సేదానికి అవకాశం దొరికింది. బర్మా - చైనారోడ్డు తెరవనే తెరిచారు- దాన్ని రైలుమార్గంచేసి బందోబస్తు చేసుకుందామని ధరేస్తాను చేసిందిచైనా. దీనికి బ్రిటిష్ ప్రభుత్వం సహాయంకూడా చేస్తున్నది.

ఏట్లయితేనేం. తాత్కాలికంగా చైనాపంట పండింది.

### అమెరికా

అమెరికా రేవుల్లో నిడిచియుండు ఇటలీ, డెన్మార్కు-నావలను అమెరికా స్వాధీనంలోకి తీసుకుంటుందట. అంటే అక్షరాజ్యాలమీద యుద్ధం ప్రకటించడమా అంటే - కాదు, బ్రిటను అమెరికా అన్నివిధాలా సహాయంచేసే కార్యక్రమంలో ఇది ఒకభాగం మాత్రమేనని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి కార్డెల్ హల్ అన్నాడు.

---


ఆర్. యస్. పి. పిక్చర్సువారి

# తారాశశాంక్

విడుదల — 5-4-41




*

— తారాగణం —

కె. పుష్పవల్లి

సూరిబాబు

రామకృష్ణశాస్త్రి

సుందరమ్మ

పారుపల్లి సుబ్బారావు

*

డైరెక్టరు

ఆర్. యస్. ప్రకాశ్.

*

5-వ తేది విడుదల సెంటర్సు

★

నెల్లూరు — క్రొత్తహాలు
తెనాలి — వెంకటేశ్వర టూరింగ్ టాకీసు
గుంటూరు — పబ్లిక్ థియేటర్సు
ఏలూరు — రామకృష్ణాటాకీసు
రాజమండ్రి — హనుమాన్ పిక్చరుపాలెస్

విడుదల తేది నిరీక్షించండి

బెజవాడ:— సరస్వతీ పిక్చర్ ప్యాలెస్
కాకినాడ:— క్రౌన్‌టాకీసు
మచిలీపట్నం:— సరస్వతీటాకీసు
విశాఖపట్నం:— పూర్ణథియేటరు

★

వివరములు:—

యస్. అహమ్మద్ ఖాన్,

క్రొత్తహాలు, నెల్లూరు.

# ★ తిక్కన ★

—బి. జాషువ.

మక్కికిమక్కి మూలమును
మారుపుసేయక, స్వీయకల్పనా
శక్తికి తానొసంగి, రస
భావపరంపర నూత్నశోభలన్
గ్రక్కు తెలుంగు భారతము
వ్రాసి సరస్వతి నుద్ధరించు మా
తిక్కనమంత్రిమండను ను
తింపనిజిహ్వ నిరర్థకంబగున్. 1.

శ్రీనిధియైన యున్మనుమ
సిద్ధిబహూకృతులంది నీదు వా
గ్ధనువు పిండిపోయినది
తీయనిమేనిపయస్సు, నేడు పెం
పూను తెలుంగువాకముల
కూపిరిపోసిన నీదుభారతం
బీనెడి నేటి కుజ్వలదిహీన
చమత్కృతి రత్నదీధితుల్ 2.

ఎవ్వాని పెగ్గడగాదు, నన్న కవితా
దింకెవ్వరుంగాదు నీ
పార ప్రజ్ఞయనవ్యసాధ్యము, కళా
సౌరభ్య సంపత్తిచే
పూరాపడ్డది తెల్గుశారద, మ
రాబుల్ లేరు నీ చేర్పు బం
గారంబున్ వెలగట్టి చెప్ప, కవిశక్రా!
తిక్కయజ్వ ప్రభూ! 3.

అల్లుండై, నిను మామగారనుచు
నాహ్వానించు రాజన్యుడున్
నెల్లూరన్ నెలకొన్న దేవుడును నీ
నేస్తంబునం గీరితిం
గొల్లంగొట్టిరి, తెల్గుదేశమునకున్
గొప్పందనంబబ్బె నీ
వల్లన్, నీ కవితా చరిత్రము నమో
వాకంబు విద్వత్కవీ! 4

కలమున్ ఖడ్గముబట్టు వీరుడవు, నీ
కావ్య ప్రపంచంబులో
నల బ్రహ్మాండము నల్లపూసయయి క
న్పట్టున్, మనుష్య ప్రవృ
త్తులు నిన్నుంబలె నాకళించెడు సమ
ర్థుల్ లేరు, నీపాదము
ద్రలచే భాల్యయశస్సు సింహపురికే
దక్కెన్ కవిగ్రామణీ! 5.

తెలుగు భాషాలోకమును కిరస్సనబూని
నిడిసన్న ఖండలేంద్రుడవు నీవు
హరిహరాదులను దీక్షాయుష్యులంజేయు
కవనమల్లెడు సృష్టికర్త నీవు
భావచిత్రములు కుప్పలుగోసి పత్రికలో
కమునేలు చిత్రలేఖకుడ నీవు
నృపతి గోల్పడియున్న నెల్లూరిరాజ్యంబు
మరలదెచ్చిన మంత్రిమణివి నీవు
దేశభాషకు రవ్వంత దీసిపోని
సభ్యతానుష్ఠితి తెల్గుభాషకునొసర్చి
గడన కెక్కిన మాతృభక్తుడవు నీవు
స్మరణీయుడవుగాను చక్కని తిక్కమంత్రి!

(శ్రీ నెల్లూరు వర్ధమాన సమాజమువారిచే తే 23-3-41 దిన జరుపబడిన తిక్కనజయంతి సందర్భమున కవిగారిచే చదువబడినది.)

## నెల్లూరు అనకట్టసిస్టం ఇర్రిగేషన్ అడ్వైజరీబోర్డ్

పై బోర్డుమీటింగు తే 17-3-41 దీన జరిగింది. షట్టర్ల రిపేరు, చెరువుల, కాల్వల, తూముల లాకింగ్ ఏర్పాట్లు వచ్చే ఇర్రిగేషన్ కాలం లోగా నే చేయవలసినదని శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు చెప్పగా, దానిని సభ్యులందరూ బలపరచిరి. హైలెవల్ కాల్వలలో పూడును, రెన్యు శెట్టర్ల మొదలునుండి ఒక మైలువరకు తీయింపవలసిందనికూడా వారు చెప్పినారు. దాన్ని శ్రీ కానుటూరు లింగారెడ్డిగారు బలపరచినారు. కోదూరు, క్రిష్ణాపట్నం కాల్వలలో ముఖ్యంగా యిది అవసరము.

## కృష్ణాజిల్లా రైతుల కోర్కెలు

శ్రీ కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతన 25-3-41 తేదీన సమావేశమైన కృ॥జి॥ రైతు సంఘకార్యవర్గం ఈక్రింది తీర్మానాలు గావించిరి.

1. కృష్ణ ఈస్టరన్ డెల్టా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డులో శ్రీ కామినేని వెంకటప్పయ్యగార్ని నియమింపుటకు జిల్లాకలెక్టరుగార్ని కోరడమైనది.

2. కృ॥జి॥ రైతుమహాసభ ఏప్రిల్ 12 వ తేదీన గన్నవరంతాలూకా ఖమిడిముక్కల గ్రామంలో శ్రీ కానూరు బలరామయ్యగారి అధ్యక్షతన జరుగును. ప్రారంభకులు శ్రీ ముక్కామల నాగభూషణంగారు.

3. గ్రామతాలూకా సంఘసభ్యుల ఎన్నికలు ఏప్రిల్ 1 మొదలు 20 లోగా పూర్తికావలెను 30 వ తేదీన తాలూకాసంఘముల కార్యవర్గఎన్నిక తాలూకా ప్రధాన స్థానములో జరుపవలెను. ఎన్నికఏర్పాట్లు చేయుటకు ప్రధాన కార్యదర్శికి అధికారమీయడమైనది.

4. జిల్లాసంఘసభ్యుల ఎన్నికకు నామినేషన్ తేదీ ఏప్రిల్ 25, 26 వ తేదీన పరిశీలన ప్రకటన 27 వ తేదీన. ఎన్నిక తేదీ మేనెల 5 వ తారీఖు ఓట్లలెఖ్ఖింపు 7 వ తేదీ. కార్యవర్గఎన్నిక 15 వ తేదీ ఎన్నికాధికారి ప్రధానకార్యదర్శి.

5. శ్రీ కామినేని వెంకటప్పయ్య, ఆ.వెం.శి. రామారావు, ముక్కామల నాగభూషణంగార్లు కల్గిన ఉపసంఘంవారు పొగాకు మార్కెటింగ్ కమిటీ విషయమై రైతుసంఘ తీర్మానములను అమలుజరుపుటకై కృషి చేయవలసియున్నది.

## హిందూ జాతీయదినం

నెల్లూరుజిల్లా హిందూసభ యాజమాన్యమున నెల్లూరులో మార్చి 28 తేదీన లాంతాకువద్ద హిందూజాతీయదినం దిగ్విజయంగా జరిగినది. సభకు పూర్వము శ్రీ వీరసావర్కారుగారి చిత్రపటము హిందూ బాలికాబాలవారందరూ కలిసి ముఖ్యవీధులలో పూరేగించారు. సభలో శ్రీ అన్నదాత అవినాశనారాయణయ్య, కంచం బిందుమాధవరావు, మందూరు లక్ష్మీనగుప్త మొదలగువారు గంభీరోపన్యాసములు గావించిరి. "సింహపురి" సంపాదకులు శ్రీ పాటూరు సుబ్బరామయ్యగారు అధ్యక్షత వహించిరి.

## విక్టోరియా రూపాయలు చెల్లుతవి

ఈ రూపాయలు 6 మాసములవరకూ అనగా సెప్టెంబరు ఆఖరువరకూ చలామణి అవుతవి. ఆ తరువాత బొంబాయి కలకత్తా బ్యాంకుల్లో మారకం అవుతవని తెలుస్తున్నది.

## నౌపడా R. S. లో కలరా

నౌపడా R. S గ్రూప్ రాళ్లపేట, దాశరథిపేట, పాతనౌపడ, రామకృష్ణాపురం, గ్రామాల్లో మార్చి 17 న ప్రారంభమై ఇప్పటికి షుమారు 12 మంది కలరా వ్యాధివల్ల చనిపోయిరి. 18 వ తేదీన జి॥ బో॥ సభ్యులు శ్రీ దుక్కా సూర్యనారాయణరెడ్డిగారు టెలిగ్రామ్ ఇవ్వగా జిల్లా అసిస్టెంటు హెల్తాఫీసరుగారు వెంటనేవచ్చి చికిత్స చేస్తున్నారు.

### ఉగాదివిందు.

ఉగాదినాడు హరిజనబాలికా వసతిగృహ బాలికలకును, అనాథ శరణాలయ బాలబాలికలకును మూర్తిగారు విందొసర్చిరి. వారికి కృతజ్ఞులము.

—వేమయ్య.

### ఉపాధ్యాయ సభ.

రాపూరు తాలూకా ఉపాధ్యాయుల మహాసభ పొదలకూరులో ఏప్రియల్ మాసములో 3 వ వారముగాని 4 వ వారముగాని జరుపబడును.

—పుల్లయ్య.





రెండు ఉత్తమ పానీయములు




నర్సూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.,
సేలం.
దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
TC-N 1



## శ్రీకృష్ణభగవానుని సాక్షాత్కారమునందుటకు ఒకే మార్గము



శ్రీ విరాట్ స్వరూపము.

ఉగాది తగ్గింపు ధరలు

2 పటములు ధర రు. 3-0-0

తపాలా ఖర్చులు వుచితము.

(ఆర్డరుతో అడ్వాన్సు పంపుడు)

20" × 28" అం॥ సైజున 12 రంగులలో దళసరి కాగితము మీద జర్మనీలో ముద్రింపబడిన శ్రీ గీతారహస్య చిత్రములతో మీ గృహముల పావనము గావించుకొని, భక్తి పారవశ్యములతో భగవత్సాక్షాత్కారమును నందుడు. వేలకొలది భక్తుల గృహముల నలంకరించి యున్నవి. నేడే మీ గృహమును కూడ నలంకరించుకొనుడు.

ఆర్డరు యిచ్చువారు అడ్రస్సు పూర్తిగాను జిల్లా తపాలాఆఫీసు పేర్లు వగైరాలు స్పష్టముగా తెలుపవలెను. ... దిగువ అడ్రెసునకు వ్రాయండి—

హెడ్ఆఫీసు: ఎం. టి. శ్రేష్టి, ప్రొప్రైటరు,

శ్రీమద్గీతాలయము, 330, దేవరాజ మొదలివీధి, మదరాసు.



శ్రీ గీతా స్వరూపము.

# * రైతులోకం *

## రైతుసంఘ అభ్యర్థులకు విజయం

### గుంటూరు పొగాకుమార్కెటింగ్ కమిటీ ఎన్నికలు.

మార్చి 17 వ తేదీన జరిగిన పై కమిటీ ఎన్నికలలో 8 స్థానములకుగాను 5 స్థానములలో—రైతుఅభ్యర్థులు లావు అంకమ్మగారు ప్రత్యర్థిధారా గోపాలకృష్ణగారిపైన 743 ఓట్లతోను, ముప్పాళ్ల వీరయ్యగారు 143 ఓట్ల మెజారిటీతోను దేవర రాఘవయ్యగారు 143 మెజారిటీ ఓట్లతోను, మరి ఇద్దరుఅభ్యర్థులు నిర్విరోధంగా గెల్చినారు. పెక్కుమంది వ్యాపారస్థులు ప్రభుత్వ ఏజంట్లు, ఉద్యోగస్థులు మొత్తంగా ఎదిరించినప్పటికీ లాభంలేకపోయింది. ఎన్నికతేదీన ఓటర్ల లిష్టులు మార్పు చేయుబడకపోతే తప్పక 3 స్థానాలుకూడా రైతుసంఘఅభ్యర్థులకే వచ్చియుండేవని నా విశ్వాసం.

—ఓ. వి.

★

## మందసా రైతుసంఘ ప్రచారము

పైప్రచారక వర్గంవారు మార్చి 21 వ తేదీ ఉదయం 8 గంIIలకు గొల్లూరులో బైలుదేరి మందసా, బుదారపంగి మొదలగు 30 గ్రామాలలో ప్రచారంగావిస్తూ సభలుజరిపి ఈక్రింది కనీసపుకోర్కెలను ఆమోదింపచేసి వాటికై ఆందోళన చేయవలెనని రైతులకు ఉత్సాహమును పురికొల్పిరి.

1. కొత్తపల్లె, గోపాలపురం, శ్రీరామాపురం మావుడిపల్లి గ్రామాల హరిజనులకు త్రాగుటకు మంచినీళ్లవసతి కల్పించవలెను.

2. జలాశయములు సుమారు 20 సంIIలనుండి మరమ్మతు లేనందువల్లను, 3, సంIIలనుండి వర్తనముకైనా పండని ఫసలీల అవ్యాయపు ఇరసాలువలను, రైతులు బాధపడిరి గనుక 1351 ఫసలీ ధీ సాయము రైతుకు చేరేవరకూ శిస్తుచెల్లించుటకు గడువు ఇప్పించవలెను.

★

## కడపజిల్లాలో ఆంధ్రరైతాంగ విద్యాలయము.

ఏప్రెల్ 15 వ తేదీనుండి 20 రోజులు జరుగును. రైతుసేవకులగు యువకులు ఈ దివ్యతరుణమును వినియోగించుకుందురుగాక!

*

## పులివెందుల తాలూకాలో రైతు సంచలనము

కడపజిల్లా రైతుసంఘ సభ్యులు శ్రీ లింగం పాలుకనివారెడ్డి, క. పి. యస్. రెడ్డి వెంకట్రామిరెడ్డిగార్లు మార్చి 17 మొదలు 22 వరకు సుమారు 30 గ్రామాలు పర్యటనంచేసి రైతు సంఘములు ఏర్పాటు చేసినారు. 17 వ తేదీన కొత్తపల్లెలోను 18 వ తేదీన మునలిరెడ్డిపల్లెలోను, 19 వ తేదీన నుంకానులలోను, దుర్గానుంట్లలోను, 20 వ తేదీన గురిజాల, జారుకుంట్లలోను, 21 వ తేదీన అంకాలమ్మ గూడూరు చేరిరి. ఆరాత్రి కోరగుంటపల్లెలో సభజరిపిరి.

*

## 5 వ కృష్ణజిల్లా రైతు మహాసభ

ఏప్రిల్ 15 16 తేదీలలో జరుగనున్నది.

సభాప్రదేశం వీరంకిలాక్ వద్ద పమిడిముక్కల గ్రామం.

అధ్యక్షులు: శ్రీ కానూరి బ. రామయ్య

ప్రారంభకులు: శ్రీ ముక్కామల నాగభూషణం

## విశాఖపట్నం జిల్లాబోర్డు

### ఉపాధ్యాయులలో అసంతృప్తి.

17-3-41 తేదీన నర్సన్నపేటలో జరిగిన వి. జి. బోర్డు మీటింగులో —స్టేషనరీఖరీదు, పోస్టేజ్ లరేట్లు ఎక్కువైనందున బోర్డుఎలిమెంటరీ బాలబాలికాపాఠశాలల కంటిజెన్సీచార్జీలు 1-4-41 తేదినుండి 100 కి 50 వంతున హెచ్చించుటకు బోర్డువారి అనుమతికోరిన— శ్రీ దుక్కా సూర్యనారాయణరెడ్డిగారి తీర్మానం ఓడిపోయింది. ఉపాధ్యాయులలో ఇందువిషయమై అసంతృప్తి ప్రబలినది —ఓ, వి.

*

## మాడుగుల కొండవారి కష్టాలు

### శ్రీ ధక్కర్ బాబాగారి పరిశీలన

హరిజనసేవా ధురంధరుడైన శ్రీ ధక్కర్ బాబాగారు శ్రీ వె. వెంకటేశ్వరశర్మగారి కోర్కెపై 18 వ తేదీన అనకాపల్లినుంచి మార్చి 19 వ తేదీన మాడుగులకు 5 మైళ్లదూరంలోనున్న గంటెవిందు మామిడితోటకు వచ్చిరి. కోరాపుట్టి ప్రాంతములోని కొండజాతుల అభ్యుదయమునకై పనిచేయుచున్న శ్రీ యల్. యన్. సాముగారు కూడా అక్కడికివచ్చిరి. ఆదినం ఉదయం సుమారు 12 మఠాలనుండి 100 కు పైగా కొండజాతుల ప్రతినిధులు రాగానే సమావేశం ప్రారంభమైనది. మొట్టమొదట ప్రతినిధులందరూ నాలుపడకుటను ప్రదర్శించి చూపిరి. ధక్కర్ బాబాగారు శర్మగారివలననూ అప్రతినిధుల వలనూ వారికష్టములన్నియూ సుకరిగ తెలిసికొనియుండిరి. కనుక వారి తెమువహించి తమకోర్కెలు తీరుటకై పోరాడవలెననియు నిర్మాణ కార్యక్రమమును శర్మగారి సహాయంతో పట్టుదలతో నెరవేర్చవలెననియూ ఉపన్యసించిరి. శ్రీ బాబాగారు చోడవరంలోని హరిజనాశ్రమమునుకూడా దర్శించిరి. 20 వ తేదీన మాడుగులలో హరిజనవాడకు వెళ్లిరి. అక్కడి అస్త్ర, మల్ల, విద్యాప్రదర్శనమునుచూచి బాబాగారు ఆనందభరితులైరి. 23 వ తేదీన బాబాగారు కొండజాతివారి పరిస్థితులనుగూర్చిన తమనివేదికను జిల్లాకలెక్టరువారికి వైస్రాయి సంస్థానంవారికి వ్రాసిపంపినారు.


నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, వచ్చు, తిమ్మెర్లు మొదలు కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోముద్రగల ఔషధములు మాత్రమే ఉపయోగించుడు.


ఇతరులు ఇదేపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,


183 కాకర్లవారివీధి, నెల్లూరు.

**SALE! SALE! SALE!** ***Reduced Sale Price Rs. 3-12-0***



జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను ఆ నెకవేలు యీవాచిని గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు



ఆభరణమువలెయుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సంII గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోష్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.




ఇది ఏప్రిల్ మొదటివారం. ఇకమూడు వారాల గడువున్నది — హిట్లర్ బ్రహ్మాండ దండయాత్రా సన్నాహానికి. బ్రిటిష్‌మంత్రి అలెన్‌బ్రూక్ అభిప్రాయంలో దండయాత్రఅనే గండం ఇంకా బ్రిటను దాటిపోలేదు. కనక పౌరులెల్లరు అప్రమత్తులై శత్రువు నెదుర్కొని నులిమివేయడానికి సిద్ధపడవలెనని ఆయన హెచ్చరిక జేసినాడు.

లండన్‌మీద, బరిసగ ప్రాంతాలమీద మార్చి ఆఖరువారంలో జరిగిన ఘోరమైన వాతీదాడులను చూడగానే, త్వరలోనే వాతీదండ్లు బ్రహ్మాండ సన్నాహం అన్నివైపులా చేయ సంకల్పించినవా? హిట్లర్‌మాటలు అక్షరాలా నిజం కాబోతున్నవా? అనిపించింది.

కాని ఇంతలోమళ్ళీకథ అడ్డంతిరిగింది. యూగోస్లేవియాలో తిరుగుబాటు - పిల్లరాజు పెత్తనదారై కొత్తప్రభుత్వం ఏర్పరిచాడు. దేశ స్వాతంత్ర్యం రక్షించుకోవడం - దేశంలో శాంతి, భద్రతలు నెలకొల్పడం ఈప్రభుత్వ ఆశయాలట. కాని వీరి విదేశాంగనీతిని గూర్చి ఒక్కమాటైనా ఇంతవరకు స్పష్టంగా తెలియలేదు.

కొత్త ప్రభుత్వం ఏర్పడగానే ఆ తు ర వ డి చర్చిల్ ప్రధాని - యూగోస్లేవియా ఆత్మశక్తి మానాన్ని తిరిగి పొందినది. దానికి అన్నివిధాలా ప్రభుత్వం సహాయంచేస్తుంది అని ఒక ప్రకటన చేశాడు. దీనికి తోడుగా అమెరికా ప్రభుత్వానికి యూగోస్లేవియా కొత్త ప్రభుత్వానికి అభయహస్తం ఇచ్చింది.

ఆంగ్లో - అమెరికన్ ఉభయుల ప్రభుత్వ రక్షణప్రభావం కలిసిరాగా - త్రైరాజ్య సంధిలో ఇదివరకటి యూగోస్లేవియా ప్రభుత్వం చేసిన సంతకాలు రద్దుఅని ఈకొత్త ప్రభుత్వం చెప్పలేకున్నది. అడకత్తెరలోని వక్క స్థితిలోనున్నది.

కారణమేమంటే టర్కీ వైఖరి ఇదేనని ప్రకటించినా యుద్ధంవస్తే ఇటో - అటో పూర్తిగా తెలియలేదు. టర్కీ - రష్యాలు అభయహస్తమిస్తే యూగోస్లేవియా ధైర్యంగా నిలబడవచ్చును. అప్పటికీ చాలా కష్టమే - ఎందుకంటే చుట్టూ పైన ఇటలీ వున్నది. అవైపు ఆస్ట్రియా, హంగేరీ లున్నవి.

వినవచ్చుటకే ఇంతధైర్యంగా ఆత్మశక్తిమానాన్ని నిల్పుకోడానికి ప్రయత్నించడమే ఘనమైన విషయం. ప్రశంసాపాత్రమైన సంగతి.

## రుమేనియా

తెమర్ద ఏకే హంగరీకిచ్చివేసిన ట్రాన్సిల్వేనియాను తిరిగి యిస్తేగాని మాప్రభుత్వం నిద్రపోదు- అని రుమేనియా ప్రధాని అంటునెమ్మ- అంటున్నాడట. అగ్నికి వాయువుసహాయమువా? లేక ఇది కేం పదంలేదా?

## ఆఫ్రికా రంగంలో

బాల్కన్ రంగంలో పరిస్థితులట్లుంటే, ఆఫ్రికాలో అవిలేమీ ఆశాజనకంగా లేవు. కారణం దిద్దమ్మ ఇటలీ మిత్రం, జర్మను సైన్యాలు, సైన్యాధిపతులు విడిదిచేసి నడిపిస్తున్నా, ఇటలీ అపజయ పరంపరకు ఈమాత్రం లోటున్నట్లు కనిపించదు. [కొరవ 7-వ పేజీలో]


✻

ఆమె దేవత -
మిత్రులఅభిమానించి ఆదరించింది,
భర్తను ప్రేమించి పూజించింది.
దేవుని నమ్మి కొల్చింది.
అందరూ ఆమెను కష్టపెట్టారు.

అతడో ?
అమాయిక యువతిని మోసగించాడు.
అర్ధాంగిని అనుమానించాడు.
అందర్నీ ఎదిరించాడు.
దేవునిధిక్కరించి దేశదిమ్మరైనాడు.

కాని -
అన్నింటినీ ధైర్యంతో ఎదుర్కొని
అందర్నీ జయించి, ఆదర్శప్రాయమైంది ఆమె, అధునిక యువతులందరికీ....

దర్శకులు:
రాజా శాండో
నటీనటులు:
పుష్పవల్లి, సి. యస్. ఆర్,
సుందరమ్మ, సత్యవతి, పులిపాటి,
గురునాధరావ్, శ్రీనివాసరావ్,

✻



జానకీ పిక్చేర్సువారి

# చూడామణి

*For Bookings Apply to Sole Distributors:-*
SRI SEETARAM PICTURES,
*Gandhinagar, BEZWADA.*


Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduyari S. Nellore.